



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 30 - మే - 2025 : పేజీలు 10


భూ భారతి, రాజీవ్ యువ వికాసం, కరీఫ్ సీజన్ సన్నద్ధతపై

# జిల్లా ఉన్నత స్థాయి అధికారులకు దిశానిర్దేశం



మంత్రి శ్రీధర్‌బాబుకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే **29**) : భూభారతి, రాజీవ్ యువ వికాసం, ఖరీఫ్ సీజన్ సన్నద్ధతపై ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉన్నత స్థాయి అధికారులకు దిశానిర్దేశం చేశారు రాష్ట్ర ఐటీ పరిశ్రమల మిగతా 2లో



సమిక్షా సమావేశంలో
మాట్లాడుతున్న
మంత్రి శ్రీధర్‌బాబు

## నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలి

○ మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ○ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న సబితారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 29): గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని, లబ్దిదారులకు ఇళ్ల స్థలాలు చూపించాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కోరారు. గురువారం సబితారెడ్డి ఆద్వర్యంలో ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు సురసాని రాజశేఖర్‌రెడ్డి కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. కందుకూరు, మిగతా 2లో

## నకిలీ విత్తనాలపై ఆకస్మిక తనిఖీలు

◆ జిల్లా స్క్వాడ్ అధికారి లక్ష్మి కుమారి ◆ వికారాబాద్ జిల్లా స్క్వాడ్ అధికారి లక్ష్మి కుమారి



మోమిన్ పెట్ మేజర్ న్యూస్ మే(**29**)
మోమిన్‌పేట మండల పరిధిలో రైతులకు అవసరమైన విత్తనాలు మరియు ఎరువులు తగిన మేరకు అందుబాటులో ఉండాలని జిల్లా స్క్వాడ్ అధికారి లక్ష్మి కుమారి తెలిపారు. గురువారం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక స్క్వాడ్ మండలంలోని విత్తన విక్రేతల వద్ద తనిఖీలు నిర్వహించారు. జిల్లా స్క్వాడ్ అధికారి లక్ష్మి కుమారి మాట్లాడుతూ, మిగతా 3లో



## సేవాలాల్ మహారాజ్ ఆలయ తృతీయ వార్షికోత్సవంలో పాల్గొన్న

## ఎమ్మెల్సీ కవిత,ఎమ్మెల్యే మల్లారెడ్డి...

శామీర్ పేట, మేజర్ న్యూస్(మే29)
మేడ్చల్ జిల్లా తూము కుంట మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న కాలనీలోని సేవాలాల్ మహారాజ్ ఆలయ తృతీయ వార్షికోత్సవంలో ఎమ్మెల్సీ కవిత, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలసి సేవాలాల్ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు కాలనీవాసులు డప్పు చప్పులతో ఎమ్మెల్సీ కవిత కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పలువురు బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### భూ భారతి, రాజీవ్ యువ వికాసం, ఖరీఫ్ సీజన్ సన్నద్ధతపై

# జిల్లా ఉన్నత స్థాయి అధికారులకు దిశానిర్దేశం

మొదటిపేజీ తరువాయి...

శాఖ మరియు జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ భవనంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డి జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి, రాజీవ్ యువ వికాసం, ఖరీఫ్ సీజన్ వంటి కీలక అంశాలపై మంత్రి సుదీర్ఘ సమిక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యాసంగిలో వరి ధాన్యం సేకరణ, త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్‌కు సన్నద్ధత, ఇందిరమ్మ ఇంళ్ల నిర్మాణాలు, భూ భారతి చట్టం అమలు తీరు, రాజీవ్ యువ వికాసం తదితర అంశాలతో పాటు వాటిలోని లోటుపాట్లను శాసనసభ్యులు సూచించగా వాటిపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాజీవ్ యువ వికాస్‌పై పలువురు శాసన సభ్యులు బ్యాంకు స్కోరింగ్‌లో ఇబ్బందులు పెడుతున్నందున అట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి రాజీవ్ వికాస్ పథకాన్ని పకడ్బందీగా అమలయ్యేలా చూస్తామని తెలిపారు. ఈ పథకాన్ని అమలు చేసి నిరుద్యోగ యువతకు బాసటగా నిలవాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని జూన్ మూడో తేదీ నుండి అన్ని మండలాల్లో విజయవంతంగా అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని మంత్రి కలెక్టర్లకు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు పంట సాగుపై అవగాహన కల్పిస్తూ... సూచనలు, సలహాలు అందజేయాలని అధికారులకు సూచించారు. యువ వికాసంలో ఆయా ప్రాంతాల్లో ప్రాధాన్యత ఉన్న యూనిట్లను ఎంపిక చేసి వారికి సరైన అవకాశం కల్పించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ భూములు ఎక్కడైనా ఆక్రమనలకు గురైతే తగిన చర్యలు తీసుకొని వాటిని కాపాడాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై జిల్లాలో ఇప్పటివరకు 17,440 ఇండ్లకు అలైన్మెంట్ ఇవ్వగా అందులో 16,617 ఇండ్లకు మంజూరు ఇవ్వడం జరిగిందని, 4,084 ఇండ్ల గ్రౌండింగ్ ఇప్పటికే పూర్తయిందని, వచ్చే వారంలో పదివేల ఇండ్లు ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో శాసనసభ్యులు కాలె యాదయ్య, అరికెపూడి గాంధీ, కసిరెడ్డి నారాయణరెడ్డి, వీర్లపల్లి శంకర్, మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డిలతో పాటు రంగారెడ్డి, వికారాబాద్ మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యంతో ఓ వ్యక్తి మృతి

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 29) :** వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఆపరేషన్ వికటించి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని కేసారం వార్డుకు చెందిన కళ్లెంల నర్సింహులు(50) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత ఆరునెలల క్రితం బోడ్డుపై కంతి ఏర్పడి తీవ్రంగా బాధపడుతున్నాడు. చేవెళ్లలోని పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి, నర్సింగ్ హోమ్‌లో చూపించున్నాడు. నర్సింగ్ హోమ్‌లో బోడ్డుపై కంతి తీయలంటే ఆపరేషన్ చేయాలని వైద్యుడు నర్సింహులుకు తెలిపాడు. ఈనెల 28 తేదిన నర్సింగ్ హోమ్‌లో ఆపరేషన్ చేసేందుకు మధ్యాహ్నం ఒంటి గంటకు అడ్మిట్ చేసుకున్నారు. సాయంత్రం 4 గంటల సమయంలో ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకెళ్లి గంటపాటు ఆపరేషన్ చేసి బయటక తీసుకొచ్చారు. గురువారం 11 గంటల సమయంలో నర్సింహులు నోరు ఎండిపోవడంతో కుమరుడు గమనించి వైద్యుడికి తెలుపగా మౌత్ వాష్ చేయించామని వైద్యుడు కుమారుడికి తెలుపడంతో తన తండ్రి లేవలేని స్థితిలో ఉన్నాడని చెప్పాడు. వైద్యుడు సెలైన్ ఎక్కించే ప్రయత్నం చేయగా సెలైన్ ఎక్కలేదు. నర్సింగ్ హోమ్‌లో సరిగ్గా వైద్యం చేయడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ నర్సింహులు కుమారుడు శ్రీకాంత్ పట్నం మహేందర్‌రెడ్డి ఆసుప్రతికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. తన తండ్రి మృతికి వైద్యులు విజయ్ కారణమని, నిర్లక్ష్యపు వైద్య చేసిన వైద్యునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 29) :**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. గురువారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజ చేసి. ఇందిరమ్మ మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరుపత్రాలు అందుకున్న వారు నెలలోపు పనులు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ప్రజా ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా నిలిచి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా నర్సింహ, టిపిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశవులు, జగన్, అనిత విజయ్, కాలె మల్లయ్య, మెకానిక్ బాబా, ఫరీద్, కృష్ణ నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, శ్రీను, శివలింగం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు ఎంబిఏ గార్డెన్‌లో కాంగ్రెస్ నియోజకవర్గ

# విస్తృతస్థాయి సమావేశం

- ముఖ్య అతిథులుగా హాజరుకానున్న ఎమ్మెల్యే కసిరెడ్డి, డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డిలు
- వివరాలు వెల్లడించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్

కడ్తాల్, మేజర్‌న్యూస్ ( మే 29): కడ్తాల్ మండల కేంద్రం సమీపంలోని ఎంబిఏ గార్డెన్‌లో శుక్రవారం కల్వకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల విస్తృతసాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమన గల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్ తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డిలతో పాటు తెలంగాణ స్పోర్ట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, ధారాసింగ్‌లు ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నట్లు యాట వివరించారు.



ఈ సమావేశంలో జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమంతో పాటు కాంగ్రెస్ మండల, బ్లాక్ నూతన కార్యవర్గాల ఎంపిక ఉంటుందని, ఈ సమావేశానికి ఆమనగల్లు బ్లాక్ పరిధిలోని కడ్తాల్, ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల మండలాల కాంగ్రెస్ అన్ని విభాగాలకు చెందిన ముఖ్య కార్యకర్తలు, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు హాజరై విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్ కోరారు. ఈ మేరకు ఆయన కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశ వివరాలను గురువారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ వెల్లడించారు.

## నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలి

మొదటిపేజీ తరువాయి...

కొత్తగూడ గ్రామ పంచాయతీలోని సర్వేనంబర్ 788,107లలో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు.

ఇళ్లు లేని పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ త్వరలో ఇట్టి సమస్యకి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. కలెక్టర్‌ను కలిసి వారిలో సీనియర్ నాయకులు లక్ష్మీ నర్సింహారెడ్డి, శేఖర్ గుప్త, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తిక్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి, గోవర్ధన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గూడులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళు



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

కందుకూరు, మేజర్‌న్యూస్(మే 29):నిరుపేదలకు గూడు కల్పించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకంగా తీసుకొచ్చిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం కందుకూరు మండలం అగర్‌మియాగూడలో ఇళ్ళ నిర్మాణానికి పంచాయతీ కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ...నివాసాలు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళ పథకం అండగా ఉంటుందని, ఆర్థిక స్థోమత లేని పేదలకు అండగా ఉంటుందన్నారు.ప్రజా పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందుతాయని యన పేర్కొన్నారు. ఈసందర్భంగా ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారులు చింతల గీత శివకుమార్, యాస మహేశ్వరి రాజు సీఎం రేవంత్‌రెడ్డి,మహేశ్వరం నియెజకరర్గం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి, సభ్యులు అనిల్ కుమార్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, యాదయ్య, రమేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 29 ):**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమాలు చేసిన ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆమనగల్లు జేఏసీ కన్వీనర్ అవ్వారి శివలింగం కోరారు. గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .గత బి ఆర్ స్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించి వారిని గాలికొదిలేసింది వారు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని జేఏసీ పక్షాన కోరుతున్నట్టు ఆయన తెలిపారు.పదేళ్ళ పాటు నిర్లక్ష్యానికి గురైనా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి సముచిత స్థానాన్ని కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి పలువురు జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం ఉద్యమకారులను అన్ని విధాలుగా అవమానించిందని. ప్రజా ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలనివారు విజ్ఞప్తి చేశారు . కాంగ్రెస్ మేనిఫెస్టో లో పొందుపరిచిన విధంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 250 చ. గ. స్థలాన్ని కేటాయించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అప్పం శ్రీను, కాలే మల్లయ్య, పూసల పరమేష్ పాల్గొన్నారు.

# నర్సంపల్లిలో "చాయ్ పే చర్చ"

## ◆ బీజేపీలో చేరిన మేకల మహేందర్ రెడ్డి, రమేష్ గౌడ్ తదితరులు



చాయ్ పే చర్చలో పాల్గొన్న బీజేపీ నాయకులు

**కీసర,మేజర్ న్యూస్(మే,29):**
కీసర మండల కేంద్రంలోని నర్సంపల్లి గ్రామంలో గురువారం ఉదయం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "చాయ్ పే చర్చ" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గ్రామ మాజీ ఉపసర్పంచ్ పైల్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీలోకి ప్రముఖ నాయకుల చేరికలు చోటు చేసుకున్నాయి.
ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు కోలా బాలరాజ్ యాదవ్,.. మేకల మహేందర్ రెడ్డి, రమేష్ గౌడ్, చేతిరెడ్డి జైపాల్ రెడ్డి, పైల్ల కొండల్ రెడ్డి తదితరులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, బోడ శ్రీనివాస్ రావు పాల్గొని వారిని అభినందించారు.
అనంతరం, మేకల మహేందర్ రెడ్డిని 176వ బూత్ అధ్యక్షుడిగా, రమేష్ గౌడ్‌ను ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ బీజేపీ అధికారికంగా ప్రకటించింది.
ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు కోలా బాలరాజ్ యాదవ్ మాట్లాడుతూ,"నర్సంపల్లిలో బీజేపీ పట్ల ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసం, ప్రధాని మోదీ నాయకత్వంపై ఉన్న నమ్మకం ఈ చేరికల ద్వారా స్పష్టమవుతోంది. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రతి బూత్‌కి సమర్థవంతమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేస్తున్నాం. మేకల మహేందర్ రెడ్డి, రమేష్ గౌడ్ లాంటి యువ నాయకుల బీజేపీలో చేరిక పార్టీకి మరింత శక్తినిస్తుందన్న నమ్మకం ఉంది," అని పేర్కొన్నారు.

# గొట్లపల్లి మొడల్ ఆదర్శ పాఠశాలల్లో అడ్మిషన్ ప్రారంభం




పెద్దేముల్ మండలం గోట్లపల్లి మోడల్ పాఠశాల

## – కళాశాల ప్రిన్సిఫాల్ గాయత్రి

**పెద్దేముల్ , మేజర్‌న్యూస్( మే 29):**
2025– 26 సంవత్సరానికి గాను పెద్దేముల్ మండల గోట్లపల్లి మోడల్ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల మందు అడ్మిషన్‌లు ప్రారంభం అయ్యాయని 6వ తరగతి నుండి 10 వ తరగతి వరకు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈఓ) గ్రుపులకు సంబందించిన అడ్మిషన్‌లు ప్రారంభం అయ్యాయని ఆసక్తి గల అభ్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సీఫాల్ గాయంత్రి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.తమ వద్ద దృవ పత్రాలతో పాటు అడ్మీషన్ ఫారంను జతపరచి ఆఫీస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలియచేశారు. దరఖాస్తు చివరి తేది 05-06 -2025 వరకు ఉందన్నారు. అన్ని రకాల హంగులతో కూడుకున్న భవనం, మౌళిక సదుపాయాలు, ల్యాబ్, లైబ్రరి సౌకర్యం ఉంటుందన్నారు. అదేవిదంగా ఉచిత పాఠ్యపుస్తకా లు, నోట్ బుక్‌లు, ఎండీఎం, యూనిఫామ్, డిజిటల్ భోదన, కంప్యూటర్‌లో శిక్షణ, ఇంటర్ విద్యార్థులకు ఎఫ్‌సెట్, నీట్ ,జేఈఈలో శిక్షణ, సీఏలో శిక్షణ, స్పోకింగ్ ఇంగ్లీష్ క్లాస్‌తో పాటు అన్ని రకాల వసతులు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిఫల్ గాయత్రి తెలియచేశారు.

# వైద్య ఖర్చులకు రూ.పది లక్షలు మంజూరు

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 29) :**తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ బీసీ కార్పొరేషన్ ఫైనాన్స్ చైర్మన్ నుతి శ్రీకాంత్ గౌడ్ ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ నాయకులు బైండ్ల మురళి తండ్రి లక్ష్మీనారాయణ గుండె సంబంధిత సమస్య ఉందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్ దృష్టికి తీసుకెళ్లగా రవి ముదిరాజ్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ తో ఈ విషయంపై చర్చించడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ విషయంపై నూతి శ్రీకాంత్ తెలంగాణ ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు తక్షణమే స్పందించి చికిత్సకు సంబంధించిన ఎల్.ఓ.సి ఇవ్వడంతో పాటు నిమ్స్ హాస్పిటల్ లో ఉన్న వైద్యులతో వారు చెప్పడం జరిగిందన్నారు. తన తండ్రి చికిత్స కోసం సహాయం చేసినటువంటి అందరికీ మా కుటుంబ సభ్యులందరము ఎప్పటికీ రుణపడి ఉంటామని బైండ్ల మురళి తెలిపారు. అనంతరం నూతి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ప్రజలలో ఉంటూ వారి సమస్యలు ప్రభుత్వం



దృష్టికి తీసుకురావాలని వారు చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఓబీసీ చైర్మన్ గువ్వ రవి ముదిరాజ్, నాయకులు దేశబోయిన రవి, మేడ్చల్ జిల్లా బీసీ సెల్ కన్వీనర్ మునిగొండ శేఖర్, మేడ్చల్ మండల్ బిసి సెల్ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి శ్రీనివాస్ గౌడ్, భవాని వెంకటేష్ యాదవ్, బైండ్ల మురళి, తదితరులు పాల్గొన్నారు,

# విద్యార్థుల బాధ్యత ఉపాధ్యాయులదే



**వికారాబాద్ మేజర్ న్యూస్ (మే 29):**
ఈరోజు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని విద్యాశాఖ డైరెక్టర్ గౌ"ఈ. వి. నరసింహారెడ్డి గారు సందర్శించారు. శిక్షణలో పాల్గొంటున్న ఉపాధ్యాయుల ఉద్దేశించి వారు మాట్లాడుతూ పాఠశాల బోధనలో, పాఠశాల నిర్మాణంలో పాటించాల్సిన పలు మార్గదర్శక సూత్రాలను వివరించారు. పాఠశాలల్లో చదివే విద్యార్థుల బాధ్యత ఉపాధ్యాయులదేనని ఆ ప్రకారంగా సమయాన్ని పాటించడంతో పాటు పాఠశాల సమయం కంటే 10 నిమిషాలు ముందుగా హాజరై, పాఠశాల సమయం పూర్తయిన తర్వాత 10 నిమిషాలు అదనంగా పనిచేయాలని సూచించారు. 5 రోజుల శిక్షణ కార్యక్రమం బోధన నైపుణ్యాన్ని పెంపొందించుటకే కాక పలు పాఠశాలలో అవలంబిస్తున్న బెస్ట్ ప్రాక్టీస్ లను తెలుసుకొని వాటిని కూడా అవలంబించాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారికి కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారిని రేణుక దేవి గారు, ఏ ఎం ఓ రామ్ మస్తాన్, జిల్లా రిసోర్స్ పర్సన్లు, డిఆర్పిలు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలపై ఆకస్మిక తనిఖీలు

*మొదటిపేజీ తరువాయి...*

దుకాణాలు విత్తన చట్టం 1966 ప్రకారం నడుచుకోవాలని తెలిపారు,విత్తన విక్రేతలు అవసరమైన లైసెన్సులు కలిగి ఉండాలని, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్, మరియు నిబంధనల మేరకు ధరల పట్టికలు ఉండాలని పేర్కొన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువులు మితమైన ధరలకు సరఫరా చేయాలని సూచించారు. ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేని షాపులకు స్టాప్ సేల్ ఇవ్వడం జరుగుతుందని కావున అందరూ ఏ కంపెనీ నుండి అయితే విత్తనాలు తెచ్చుకున్నారో ఆ కంపెనీ యొక్క ప్రిన్సిపల్ సర్టిఫికెట్ తప్పకుండా దగ్గర ఉంచుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జయశంకర్ మాట్లాడుతూ, రైతుల నమ్మకాన్ని నిలబెట్టేలా విత్తన విక్రయాలు జరగాలనీ, ఎలాంటి నకిలీ విత్తనాలు గాని, అధిక ధరలకు విక్రయాలు గాని జరగరాదని స్పష్టం చేశారు. రైతులకు నష్టమవకుండా నియమ నిబంధనల మేరకు మాత్రమే విత్తనాలు విక్రయించాలన్నారు. రైతులు పంట పూర్తి కాలం అయ్యేవరకు బిల్లులను మరియు ఖాళీ చేసిన విత్తన ప్యాకెట్లను భద్రపరచుకోవాలని సూచించారు.

# రైతులకు నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలి

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**దోమ, మేజర్ న్యూస్ (మే 29)**
దోమ మండల పరిధిలోని ఐనాపూర్‌లో వరి కొనుగోలు కేంద్రం ఆవరణలో ఆరబోసిన వరి ధాన్యాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రుతుపవనాలు ముందుగానే వచ్చినందున వర్షాలు కురియడం జరుగుతుందని దీనివల్ల ధాన్యాన్ని ఆరబెట్టడం ఇబ్బంది అవుతుందన్నారు. తేమ శాతం ఎక్కువగా ఉన్నప్పటికీ రైతులకు నష్టం వాటిల్లకుండా వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేర వేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరవేసేందుకు అదనంగా లారీలను, హమాలీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లకు చేరవేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తో పాటు డీసీఎంఎస్ రాము, ఉప తాహశీల్దార్ నర్సింలు, ఆర్ ఐ సుదర్శన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని జంతు దాడిలో మేక మృతి



**చౌడాపూర్,మేజర్ న్యూస్(మే 29):**
గుర్తుతెలియని జంతు దాడిలో మేక మృతి చెందిన ఘటన చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది.మందిపాల్ గ్రామానికి చెందిన సంటి అంజయ్య రోజులాగే ఉదయం పొలానికి వెళ్ళగా మేక రక్తపుమాడుగులో కన్పించడం జరిగింది.ఏదో గుర్తుతెలియని జంతు దాడిలో మేక మృతి చెందినట్లుగా తెలుసుకుని వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారన్ని అందించాడు. చుట్టూ ముట్టు పొలాల దగ్గర ఉన్న రైతులు చిరుత పులి వేటాడిందేమో అనే అనుమానంతో భయపడ్డారు.అటవీశాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకొని జంతు కళేబరాన్ని పరిశీలించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... స్థానికులు తిరగడంతో పాదముద్రలు చెదిరిపోయాయని, చిరుత పులి ఇంత క్రూరంగా తినదని మరి ఏదైనా గుర్తు తెలియని జంతువు దాడి చేసిందన్నారు.

# యువ వికాసం.. ఎందరికీ అవకాశం..!

- రుణ సాయంపై యువత ఆశలు
- జూన్ 2నుంచి పంపిణీకి సిద్ధమవుతున్న అధికారులు
- మండలంలో 2,570 దరఖాస్తులు


రాజీవ్ యువ వికాసానికి అర్జీ చేసుకుంటున్న దరఖాస్తుదారులు (ఫైల్)

**మంచాల, మేజర్ న్యూస్ (మే 29) :**
నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఎవరికి అవకాశం దొరుకుతుందోనని యువత ఆశతో ఎదురుచూస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు ప్రభుత్వం రాయితీ రుణాలను అందించనుంది. జూన్ 2న లబ్దిదారుల ఎంపిక పత్రాలు అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో మండల కార్యాలయాల్లో యువ వికాసం సందడి నెలకొంది. మండల స్థాయిలో లబ్దిదారుల లెక్కలు తేల్చి జిల్లా కమిటీకి పంపించాలని ఆదేశాలు రావడంతో మండల స్థాయి అధికారులు లబ్ధిదారుల ఎంపికలో తన మునకలయ్యారు. ఒక కుటుంబంలో ఒక్కరికే స్వయం ఉపాధి పథకం మంజూరు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. దాంతో కేటగిరీల వారీగా వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలిస్తున్నారు. మండలంలో మొత్తం 23 గ్రామపంచాయతీలు ఉండగా 2,570 మంది దరఖాస్తు చేసుకున్నారు.

**★ అంతిమంగా దక్కేదెవరికో?**
మండలంలో దరఖాస్తులను ఇప్పటికే పంచాయతీల వారీగా పరిశీలన జరిపారు. రేషన్‌కార్డు, పేదరికం, దివ్యాంగులు, ఒంటరిమహిళ, గతంలో ఏ పథకం ద్వారా లబ్ది పొందకుండా ఉండడం తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రాథమిక అర్హత ఉందా లేదా అని పరిశీలిస్తున్నారు. అంతిమంగా రాజకీయ నాయకుల అండదండలు ఉన్న వారికే అందుతాయా లేదా అర్హత ప్రకారం కేటాయిస్తారా..? అనే సందేహలతో దరఖాస్తుదారులున్నారు.

**★ మొదటి దఫా రూ. 50వేల దరఖాస్తుదారుల ఎంపిక**
మొదటి విడతలో రూ. 50వేల రుణం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల ఎంపిక జరగనుంది. వీరికి జూన్ 2న పత్రాలను అందజేస్తారు. రూ. 50 వేల దరఖాస్తు లబ్ధిదారులకు ప్రభుత్వం పూర్తి సబ్సిడి అందిస్తుంది.

**★ ఉన్నతాధికారులకు నివేదించాం :**



రాజీవ్ యువ వికాసం పథకం కింద వివిధ కేటగిరీలకు 2,570 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీటన్నింటిని విభజించి ఉన్నతాధికారులకు పంపించాము. అధికారుల ఆదేశాల మేరకు ఎంపిక జరుగుతుంది. అర్హులకు తప్పకుండా రుణాలు మంజూరవుతాయి. ఎవరూ ఆందోళన చెందవద్దు.

**–బాలశంకర్, ఎంపీడీవో, మంచాల**

# రైతు సంక్షేమం కోసమే కేంద్రప్రభుత్వం పని చేస్తుంది

- రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి
- అమీర్‌పేట్ వాజ్‌పేయి వ్యవసాయ క్షేత్రంలో మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం
- రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చి హామిలు ఏమయ్యాయి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మే29): కేంద్ర ప్రభుత్వం రైతుల కోసమే పని చేస్తుందని 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను రికార్డు స్థాయిలో పెంచిన నరేంద్ర మోడీ రైతుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు.గురువారం మహేశ్వ రం మండలం అమీర్‌పేట్ అటల్ జీ వ్యవసాయ క్షేత్రంలో బిజెపి కిసాన్ మోర్చా నాయకులు రైతులతో కలసి బుధ వారం క్యాబినెట్ సమావేశంలో కనీస మద్దతు ధరను పెంచినందుకు ప్రధానమంత్రి మోడీ కి అభినందనలు తెలియజేస్తూ మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2014 నరేంద్ర మోడీ ప్రధానమ ంత్రిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుండి నేటి వర కు దఫాల వారీగా కనీస మద్దతు ధరను రికార్డ్ స్థాయిలో పెంచిన ఘనత కేంద్ర ప్రభుత్వనిదేఅని అన్నారు. భారతదేశ అభివృద్ధి వ్యవసాయ అభివృద్ధి పై ఆధారపడి ఉన్నదని విశ్వసిస్తున్నారని రైతు బాగుంటేనే దేశం బాగుంటుం దని ఆలోచనతోనే రైతాంగానికి అన్ని రకాలుగా అండగా నిలుస్తున్న ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమని తెలిపారు.. రసాయన ఎరువుల ధరలు అంతర్జాతీయ మార్కెట్లో విపరీతంగా పెరిగినప్పటికీ పాత ధరలకే రసాయన ధరలను అందించడంతో పాటు వ్యవసాయ రంగంలో నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానము నూతన వంగడాల ఆవిష్కరణ దిశగా ప్రగతి పథంలో వ్యవసాయాన్ని తీసుకువెళ్లే ప్రయ త్నం నరేంద్ర మోడీ చేస్తున్నారని వ్యాఖ్యానిం చారు. ప్రధానంగా తెలంగాణలో వరి ప్రత్తి వంటి పంటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారని వారికి మద్దతు ధరల పెంపు తీపి కబురుగా అభివర్ణించారు. పత్తికికి క్వింటాలకు 589 రూపాయలను, వడ్లకు క్వింటాలకు 69 రూపాయలు జొన్నలకి క్వింటాలకు 328 రూపాయలు వేరుశనగ క్వింటాలుకు480 రూపాయలు మొక్కజొన్న క్వింటాలకు175 రూపాయలు ఇలా రకాల పంటలకు గణనీయంగా పెంచుతూ నిర్ణయం తీసుకోవడం శుభదాయకమ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా శాసనసభ ఎన్నికల సమయంలో అన్ని రకాల పంటలకు 500 రూపా యాల బోనస్ ఇస్తామని ప్రకటించి మాట తప్పడం విచారకరమని, రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు అండగా నిలబడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాండిచ్చేరి కిసాన్ మోర్చా ఇంచార్జ్ పాపన్న గౌడ్, మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజ య్య యాదవ్, అటల్ బిహారీ వాజ్పేయి వ్యవసాయ క్షేత్ర నిర్వాహకులు హరిబాబు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దే సుదర్శన్ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జక్కా రవీందర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి నిరంజన్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ యాదవ్, అనంతయ్య గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాసాని వెంకటేష్ గౌడ్, గుంత లక్ష్మయ్య, బిజెపి మండల అధ్యక్షుడు యాధిష్, జిల్లా కార్యవర్గ సభ్యులుఆయిళ్ల యాదయ్యగౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**మంచాల, మేజర్ న్యూస్ (మే 29) :**
మండలంలోని లోయపల్లి గ్రామానికి చెందిన దోసపాటి బాలమణికి రూ. 64 వేల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండేట్కర్ మహేందర్‌జీ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మోతిరాం నాయక్, మిద్దె శ్రీనివాస్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు శివ శంకర్, నాయకులు వెంకటేష్, సీనియర్ నాయకులు సత్యనారాయణ, రాంచందర్, పిఏసిఎస్ డైరెక్టర్ వేణుగోపాల్ రావు, నాయకులు జంగయ్య, బాలు నాయక్, రమేష్, నవీన్, శివ, మహేందర్, మారయ్య తదితరులు పాల్గొన్నారు.


బాధితురాలికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న నాయకులు

# స్నేహితుని కుటుంబానికి అండగా బాల్యస్నేహితులు


ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న బాల్య స్నేహితులు

**కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 29):**
పదవ తరగతి వరకు తమతో చదువుకు న్న తోటి స్నేహితుడు అకాల మరణంతో చలించిన బాల్య స్నేహితులు కుటుం బానికి అండగా నిలిచారు.కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్‌లో నారోజు బాలకృష్ణ ఇటీవల అకాల మరణం పొందడంతో విషయం తెలుసున్న 2005–06 పదవ తరగతి సహధ్యాయులు వారి కుటుంబానికి అండగా ఆయన భార్య రాజేశ్వరి, కూతు రు హరిప్రియ, కుమారుడు మనోజ్‌లకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయా న్ని అందించారు. ఈసందర్భంగ వారు ఏ ఆపద వచ్చిన అండగా నిలబడుతా మని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బాల్య స్నేహితులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

- నేడు చలో కలెక్టర్ కార్యాలయం ముట్టడి
- సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య


ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

**మంచాల, మేజర్ న్యూస్ (మే 29) :**
ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. బుధవారం మంచాల గ్రామంలో ఉపాధి హామీ పని జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి కూలీల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడికి కూలీలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. గతంలో ఉపాధి హామీ పథకానికి రూ. 2లక్షల కోట్ల బడ్జెట్ ఉంటే ఇప్పుడు రూ. 86 వేల కోట్లకు కేంద్రం కుదించిందన్నారు. అదే విధంగా గతంలో 23 కోట్ల జాబ్ కార్డులు ఉంటే ఇప్పుడు 13 కోట్లు మాత్రమే ఉన్నాయన్నారు. కూలీలకు రోజూవారి వేతనం రూ.600లతో పాటు, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య, మంచాల గ్రామశాఖ కార్యదర్శి గడ్డం బాల్‌రాజ్, ఉపాధి కూలీలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా గణపతి చించోలే జన్మదిన వేడుకలు




**జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 29):** జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీకి చెందిన గణపతి చించోలే జన్మదిన వేడుకలను బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు లింగాయత్ సమాజానికి చెందిన పలువురు నాయకులు, బంధుమిత్రులు శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# వన మహోత్సవంలో పండ్లు, ఔషద మొక్కలు ఎక్కువ నాటాలి

- 70.6 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో సన్నాహాలు
- ప్రతి మొక్కను వెబ్సైట్‌లో జియోట్యాగ్ చేయాలి
- అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,29):** వర్షాకాలం ముందుగానే మొదలైన నేపథ్యంలో ఈసారి వన మహోత్సవం కార్యక్రమాన్ని ముందుగానే ప్రారంభించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామీణాభివృద్ధి, అటవీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 70.604 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో పల్లెప్రాంతాలు, రోడ్ల ఇరువైపుల, ప్రభుత్వ పాఠశాలలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృతంగా మొక్కలను నాటాలని సూచించారు. మొక్కలలో కనీసం 10 శాతం పండ్లు, ఔషధ మొక్కలు, ఈత మొక్కలు ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

అదనంగా, మొక్కలు నాటడమే కాకుండా వాటికి రోజువారీ నీరు పోయడం, ఎరువులు వేయడం వంటి సంరక్షణ చర్యలు తప్పనిసరి అని స్పష్టం చేశారు. మొక్కలు నాటేందుకు సరిపడా స్థలాలను గుర్తించి, నాటిన ప్రతి మొక్కను (టీజీ ఎఫ్ యంఐఎస్) వెబ్‌సైట్‌లో జియోట్యాగింగ్ ద్వారా నమోదు చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్టు అధికారి కె. సాంబశివరావు, జిల్లా అటవీ శాఖాధికారి జి. జానకిరాం, పర్యాటక శాఖాధికారి ఎం. శ్రీధర్, ఆర్ అండ్ బీ ఇంజనీర్ టి. శ్రీనివాస్ మూర్తి, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖాధికారి బీ. వినోద్ కుమార్, హౌసింగ్ అధికారి పిడి రమణ మూర్తి, హెచ్ఎండీఏ, జిహెచ్ఎంసీ, అటవీ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతున్న అదనపు కలెక్టర్..



# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అప్రమత్తంగా వ్యవహరించండి

**వర్షాల హెచ్చరికలతో తడవకుండా ధాన్యం తీసుకురావాలి : అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,29):** రైతులు తేమ, తాలు, మట్టి పెడలు లేని నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి సూచించారు. గురువారం ఆయన మండలంలోని ఏదులాబాద్, అంకుశాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట పౌర సరఫరాల జిల్లా మేనేజర్ ఎల్. సుగుణబాయి, ఇతర సంబంధిత అధికారులు ఉన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ శాతం 17లోపు ఉన్న వడ్లను మాత్రమే సేకరిస్తామన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో వర్షాలు ఎప్పుడు కురుస్తాయో ముందస్తుగా తెలుసుకునేందుకు వెదర్ ఫోర్కాస్ట్ యాప్ ద్వారా సమాచారాన్ని అందించి, రైతులకు హెచ్చరికలు ఇవ్వాలని ఇన్‌చార్జ్‌లకు సూచించారు. ధాన్యాన్ని తడవకుండా కాపాడుకునేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

**రవాణా, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి**

పాడి కాంట్రాక్టర్‌కు ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, అదనపు వాహనాల కోసం ఆర్టీఓ అధికారులను సంప్రదించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ మీటర్లు తగినన్ని ఏర్పాటు చేయాలని మార్కెటింగ్ అధికారికి సూచించారు. హమాలీలను కేటాయించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొన్నారు.

**ఆన్లైన్ నమోదు, చెల్లింపుల స్పష్టత**



ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

వడ్లు దింపిన వెంటనే ట్యాబ్ ద్వారా రైతుల వివరాలను నమోదు చేయాలి. కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా జిల్లా సహకార అధికారి పర్యవేక్షించాలి.రైతులు ధాన్యం అమ్మిన 48 గంటల లోపే వారి బ్యాంక్ ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తామని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని కొనుగోలు కేంద్రాలను జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు.

# నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

**మండల వ్యవసాయ అధికారి వీరస్వామి**

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 29):** నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కుల్కచర్ల మండలం వ్యవసాయ అధికారి వీరస్వామి అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలో తిరుమల ఫర్టిలైజర్ ఎరువుల దుకాణాని తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు కొనుగోలు చేసిన వస్తువుకు దుకాణదారులు రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. అధీకృత డీలర్ల వద్ద మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. షాపుల యజమానులు తప్పనిసరిగా రికార్డులు నిర్వహించాలన్నారు. షాపులకు లైసెన్స్ కలిగి ఉండాలని, స్టాక్ పాయింట్స్ వివరాలను తప్పనిసరిగా రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు.



## ఇంచార్జ్ తహసిల్దార్‌గా చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరణ



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 29):** కుల్కచర్ల మండల ఇంచార్జి తహసిల్దార్ గా డిప్యూటి తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ గురువారం భాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్ మురళీధర్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళడంతో డిప్యూటీ తహసిల్దార్‌గా ఉన్న చంద్రశేఖర్ భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నూతన రెవెన్యూ చట్టాలను ప్రజలకు అవగాహన కల్పిస్తూ రెవెన్యూపరమైన సమస్యల పరిష్కారంలో అందరితో కలిసి ముందుకుసాగుతామని పెర్కొన్నారు.

## అలియా బాద్ మున్సిపల్ కమిషనర్‌గా చంద్ర శేఖర్

**అలియాబాద్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం కమిషనర్**



**షామిర్‌పేట్, మేజర్ న్యూస్ (మే 29):** మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన అలియాబాద్ మున్సిపాలిటీకి తొలి కమిషనర్‌గా చంద్రశేఖర్ గురువారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నగరపాలక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.పదవీ స్వీకరణ అనంతరం కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ “ప్రజల అవసరాలను ప్రాధాన్యంగా తీసుకొని పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టిసారిస్తాం. అలియాబాద్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే దిశగా సమిష్టిగా పనిచేస్తాం,” అని వెల్లడించారు.కమిషనర్‌కు స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. కొత్త మున్సిపాలిటీ ఏర్పాటు ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మూడు చింతలపల్లి నూతన కమిషనర్

**పవన్ కుమార్ బాధ్యతల స్వీకరణ - అభివృద్ధి లక్ష్యంగా పరిపాలన**



**శామీర్ పేట,మేజర్ న్యూస్ (మే,29):** తాజాగా ఏర్పాటైన మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా మూడు చింతలపల్లి మున్సిపాలిటీకి కమిషనర్‌గా ప్రభుత్వ పరిపాలన శాఖ అధికారి పవన్ కుమార్ గురువారం పదవిలోకి ప్రవేశించారు. అధికారిక కార్యక్రమంలో నగరపాలక శాఖ అధికారుల బృందం సమక్షంలో బాధ్యతలు చేపట్టారు.పదవీ స్వీకరణ అనంతరం ఆయన మాట్లాడుతూ, “ప్రజల అవసరాలకు అనుగుణంగా పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. ఆదర్శ మున్సిపాలిటీగా మూడుచింతలపల్లిని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం,” అని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపాలిటీ ఏర్పాటుతో ప్రాంత అభివృద్ధికి గుణాత్మక మార్పులు చోటుచేసుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మండల మహిళా సమాఖ్య సమావేశం




**దోమ, మేజర్ న్యూస్ (మే 29):** దోమ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అనసూజా అధ్యక్షతన మండల మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఇ. వెంకట్ పాల్గొని దోమ మండలంలోని అన్ని పాఠశాలలకు పాఠశాలలు పునఃప్రారంభం జూన్ 12 నాటికి యూనిఫామ్‌లు కుట్టి అందించాలని తెలియజేశారు. మండలంలోని నిరక్షరాస్యులను గుర్తించి వారికి వయోజన విద్యా అందించే కృషి చేయాలని, 10వ తరగతి, ఇంటర్ లో ఫెయిల్ అయిన విద్యార్థులను గుర్తించి, వారిని ఓపెన్ స్కూల్,ఓపెన్ ఇంటర్, లో చేర్చే విదంగా వివిధ గ్రామాల మహిళా సమాఖ్య సభ్యులు కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ సమాఖ్య అధ్యక్షులు, సీసీ లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ఇదిరమ్మ ఇళ్ల పథకం

★ దేప భాస్కర్‌రెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 29) ఇళ్లు లేని నిరుపేదలకు అండగా ఇళ్ల పథకాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా గురువారం మండలంలోని ఆకులమైలారం, రాచులూరు గ్రామాలలో ముగ్గులు పోసి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కలను



ఆకులమైలారంలో ప్రొసిడింగ్ అందిస్తున్న దేప

నిజం చేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మహేశ్వరం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిలకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో



కార్యక్రమంలో సత్యనారాయణ, గౌరెగె రాజు, సరికొండ మల్లేష్, జగన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏ.సురేందర్, దంతోజు నర్సింహ చారీ, శ్రీశైలం, బాబు, రావుల సురేష్, అశోక్, చంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ రామ్‌రెడ్డి, రావుల జంగయ్య, యాదయ్య, శ్రీకాంత్, పాల రాజు, గౌరిగె పవన్, గుర్రం శివ, పాండు, మల్లేష్, సూరి, అమరేందర్, సత్యం నర్సింహ, వెంకటేష్, లాడే శ్రీశైలం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

★మండలంలోని కొత్తగూడలో పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గలు పోసి, లబ్దిదారులకు ప్రొసిడింగ్‌లు అందించారు. కార్యక్రమంలో నాయకులు సౌడపు శేఖర్‌గౌడ్, ఎండి.ఖదీర్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు కుమ్మరి కృష్ణ, దేవేందర్ రెడ్డి, నరేందర్‌రెడ్డి, దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

# తిరంగా యాత్రను విజయవంతం చేయాలి

**బీజేపీ మండల అధ్యక్షుడు టి యాధిష్**

**మహేశ్వరం,మేజర్‌న్యూస్(మే29):** పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత త్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో మన సైనికులు చూపిన పరాక్రమానికి సెల్యూట్ చేస్తూ మహేశ్వరం మండల కేంద్రంలో 3వ తేదీన జరగబోయే తిరంగా యాత్ర విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షులు యాదిష్ అన్నారు.గురువారం మండలంలోని అమీర్‌పేట్ వాజ్‌పేయి వ్యవసాయం క్షేత్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2000 మందితో తిరంగా యాత్ర జూన్ 3న సాయంత్రం 4 గంటలకు మహేశ్వరం మండల కేంద్రంలో నిర్వహిస్తున్నమని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్,పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి బీజేపీ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజు భూపాల్ గౌడ్ తదితరులు పాల్గొ టారని అన్నారు. తెలిపారు.ఈ కార్యక్రమానికి జా తీయ



సమావేశంలో మాట్లాడుతూన్న బీజేపీ మండల అధ్యక్షుడు టి యాధిష్

కిసాన్ మో ర్చా కార్యదర్శి బస్వ పాపయ్య గౌడ్, బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, పార్లమెంట్ సహా ఇంచార్జ్ అనం తయ్య గౌడ్,ఎస్టి మోర్చా రాష్ట్ర నాయకులు దేశ్య నాయక్, పంత్ నాయక్,దళిత మోర్చా రాష్ట్ర నాయకు లు మంత్రి ముత్యం, బిజెపి జిల్లా కార్యదర్శి ఆయిళ్ల యాదయ్య గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యద ర్శి సుదర్శన్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ మాజీ సర్పంచులు బుగ్గని శంకర్, తౌటి శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల అధ్య క్షులు శ్రీనివాస్, యువ మోర్చా మండల అధ్యక్షులు శ్రావణ్, జిల్లా నాయకు లు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ క్షేత్రాల నాయకులు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణకు ఘన స్వాగతం పలుకుదాం

**బక్కని రవి మాదిగ**

**మహేశ్వరం,మేజర్‌న్యూస్(మే29):** రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారాన్ని అందకుని తెలంగాణకు వస్తున్న మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలుకుదామని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి బక్కని ర వి మాదిగ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబం ధ సంఘాల అత్యవసర సమావేశ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత అత్యు న్నత పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని ఈనెల 31న వరంగల్ నగరానికి వస్తున్న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగకి ఘన స్వాగతం పలకడానికి మహేశ్వ రం మండలంలోని నుండి ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల శ్రేణులు జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరం గల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని తెలిపారు.కులం పేరు చెప్పుకోవడానికి భయపడే స్థాయి నుండి



మాదిగ పేరు పక్కన పద్మ శ్రీ తీసుకొచ్చిన మహనీ యుడు పల్లెలో పలకరింపుకి రాష్ట్రపతి భవన్ లో బలంగా పలకరించిన ఘనుడు పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగకి ఘనస్వాగతం పలుకు దాం అని పిలుపునిచ్చారు.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గణేష్ మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షు డు ఎర్ర కృష్ణ మాదిగ,ఎ మ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి నర్మాడ అర్జున్ మాదిగ, బక్కని అశోక్ మాదిగ,ఎర్ర శేఖర్ మాదిగ, తిరుమలి కృష్ణ మాదిగ,ఎర్ర నవీన్ మాదిగ పాల్గొన్నారు.

### ఎర్రకుంటలోకి నీటిని తరలించేందుకు

# స్పీడ్ బ్రేకర్ ఏర్పాటుకు శంకుస్థాపన

**– పాల్గొన్న పూలపల్లి రాజేందర్‌రెడ్డి, టింకురెడ్డిలు**



పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

**గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 29):** ఎట్టకేలకు శాంతినగర్ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం పట్ల బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ శాంతినగర్ రోడ్డుపై వర్షపునీరు వృథాగా పోకుండా సీసీ రోడ్డు, స్పీడ్ బ్రేకర్లను టింకురెడ్డి ఏర్పాటు చేయించేందుకు శంకుస్థాపన చేయించారు. ఈ సందర్భంగా పూలపల్లి రాజేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షపునీటిని ఒడిసి పట్టి ఎర్రకుంట చెరువులోకి నీటిని మళ్లించేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ మేరకు చొరవ చూపిన టింకురెడ్డిని అభినందించారు. అనంతరం టింకురెడ్డి మాట్లాడుతూ.. వర్షపు నీరుతో ఎర్రగుంట నిండుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు సహకరించిన ఎమ్మెల్యే, కార్పోరేషన్ కమిషనర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తయ్యేలా చూస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సంతోష్ ముదిరాజ్, లక్ష్మీనగర్ కాలనీ అధ్యక్షులు రవికాంత్‌రెడ్డి, భాగ్యనగర్ కాలనీ అధ్యక్షులు పీఎస్ గోపాలాచారి, కార్యదర్శి విశ్వనాథం, సురేందర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జల్ పల్లిలో తై బజార్ వేలం

**▸ 11 లక్షలు పలికిన వేలం పాట**



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 29):**
జల్ పల్లి పురపాలిక కార్యాలయంలో గురువారం తై బజార్ వేలంపాట మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తై బజార్ వేలంలో మొత్తం ఆరు మంది గుత్తేదారులు పాల్గొనగా, అలీ మన్సూరి అనే గుత్తేదారు రూ.11లక్షల 3500 కు వేలం పాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. గత ఏడాది 2024-25 సంవత్సరంకుగాను 9,90,000 వేలం జరిగిందని, ప్రస్తుతం 2025-26 సంవత్సరానికి గాను 11 లక్షల 3500 వేలం జరిగిందన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే,ఈ సంవత్సరం రెండు లక్షలకు పైగా వేలంపాట ఎక్కువ జరిగిందని కమిషనర్ తెలిపారు. ఈ వేలం పాట దక్కించుకున్న గుత్తేదారు 1-06-2025 నుండి 31-05-2026 వరకు తై బజార్ పైకం వసూలు చేసుకొనుటకు అర్హులని, అయితే మున్సిపల్ అధికారులు నిర్ణయించిన ధరలను మాత్రమే తై బజార్‌లో వసూలు చేయాలని కమిషనర్ తెలియజేశారు. ఈ వేలం పాటలో రెవెన్యూ అధికారి జ్యోతి రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ భానుచందర్, గుత్తేదారులు మొహమ్మద్ మస్తాన్ వలి, నవీన్ గౌడ్, మహమ్మద్ అలీ, ఎస్.కె అమీర్, బి నాగభూషణం, ఎండి అలీ, ఎండి జమీయుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన వెంకటేశ్వరస్వామి జాతర ఉత్సవాలు

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 29) :** చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలోని శ్రీదశవతార సహిత లక్ష్మి అలవేలు మంగ సమేత వెంకటేశ్వరస్వామి జాతర ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మే 30న రాజగోపురం, కలశ ప్రతిష్ఠ, 31న గరుడసేవ, శ్రీవారి కళ్యాణం, జూన్ 1న రథోత్సవం, జూన్ 2న దోపోత్సవ కార్యక్రమాలు ఉంటాయని గ్రామ మాజీ సర్పంచ్ అనూషసత్తయ్యగౌడ్ తెలిపారు. భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# వైద్య సేవల నాణ్యతకు ఖచ్చితమైన డేటా అవసరం: డా. ఉమా గౌరి

## హెచ్ఎంఐఎస్, రొటాసిల్ వ్యాక్సిన్, క్యాచ్ అప్ క్యాంపెయిన్‌పై సమగ్ర శిక్షణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 29):**
పిల్లల ఆరోగ్య రక్షణలో టీకాలు సమయానికి అందించడమే కాకుండా, వాటి సమాచారాన్ని ఖచ్చితంగా నమోదు చేయడం కూడా అంతే ముఖ్యమని జిల్లా వైద్యాధికారి డా. సీ. ఉమా గౌరి తెలిపారు.గురువారం మేడ్చల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (హెచ్ఎంఐఎస్) డేటా నమోదు, రొటాసిల్ వ్యాక్సిన్ రెండో డోసు ప్రవేశపెట్టడం, అలాగే క్యాచ్ అప్ టీకా క్యాంపెయిన్ నిర్వహణపై మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సమగ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. సీ. ఉమా గౌరి మాట్లాడుతూ, “పిల్లలకు టీకాలు సమయానికి, పాక్షికంగా కాకుండా పూర్తి విధంగా అందించడమే కాకుండా, వాటి సమాచారాన్ని ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారా వైద్య సేవల నాణ్యత పెరుగుతుంది. ఎలాంటి ఆరోగ్య కార్యక్రమం విజయవంతం కావాలంటే డేటా సక్రమంగా ఉండటం అవసరం” అని పేర్కొన్నారు.

ఈ శిక్షణలో జిల్లాలోని అన్ని రిపోర్టింగ్ సూపర్వైజర్లు, ఏఎన్ఎమ్‌లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు. టీకాల తాజా షెడ్యూల్, ఎన్ఆర్పీ క్యాంపెయిన్ అమలు విధానం, ఎన్ఐఎస్ వ్యాక్సిన్ సమీక్ష వంటి అంశాలపై సంపూర్ణ అవగాహన కల్పించబడింది.ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. శోభారా ణి, జిల్లా టీకాకరణాధికారి డా. కౌశిక్ సాంకేతిక మార్గదర్శకత్వం అందించా రు. సకాలంలో టీకాలు అందించడం మరియు వాటి సరైన రికార్డింగ్ నిర్వహణ ద్వారా నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సాధ్యమవుతుందని వారు అన్నారు.





# ఆర్ఎస్ఐ, బి.అశోక్ రెడ్డి సేవలు స్ఫూర్తిదాయకం

## - జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రాతినిది మేజర్ న్యూస్ ( మే 29 ):**
జిల్లా పోలీస్ హెడ్ క్వాటర్స్ నందు ఆర్ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందుతున్న బి.అశోక్ రెడ్డికి జిల్లా పోలీస్ కార్యలయం లో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అశోక్ రెడ్డిని సన్మానించారు. అశోక్ రెడ్డి పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా ప్రస్థానం ప్రారంభించి, హెడ్ కానిస్టేబుల్గా, ఏఆర్ఎస్ఐగా, ఆర్ఎస్ఐగా పదోన్నతులు పొందారు. మొత్తం 40 సంవత్సరాల 3 నెలల సుదీర్ఘ కాలం పాటు ఆయన పోలీస్ శాఖకు నిబద్ధతతో విశేష సేవలందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ.... అశోక్ రెడ్డి సుదీర్ఘ సేవలను, అంకితభావాన్ని, క్రమశిక్షణను కొనియాడారు. 40 ఏళ్లకు పైగా ఎలాంటి రిమార్క్ లేకుండా క్రమశిక్షణతో విధులు నిర్వహించడం ప్రశంసనీయమని, ఆయన సేవలు యువ సిబ్బందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. పోలీస్ ఉద్యోగం ఎంతో సవాలుతో కూడుకున్నద ని, కుటుంబ సభ్యుల సహకారం లేనిదే ఇంత సుదీర్ఘకాలం సమర్థవంతంగా పనిచేయడం సాధ్యం కాదని, వారి త్యాగాలను కూడా గుర్తించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో పదవీ విరమణ ఒక ముఖ్యమైన ఘట్టమని, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి, ఎలాంటి మచ్చ లేకుండా



పదవీ విరమణ చేస్తున్న అశోక్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

పదవీ విరమణ తర్వాత ఆయన తన కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖ ఆయనకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం జిల్లా ఎస్పీ అశోక్ రెడ్డిని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి వీరేష్ , ఏఓ జోతిర్మనీ, ఆర్ఐ లు, జిల్లా పోలీస్ ప్రసిడెంట్ అశోక్ ఇతర పోలీస్ అధికారులు, డిపిఓ సిబ్బంది, అశోక్ రెడ్డి గారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి విత్తనాలు వచ్చేశాయ్...




**పెద్దేముల్ , మేజర్‌న్యూస్( మే 29):**
ఖరీఫ్ విత్తనాలు నాటడం ప్రారంభం కాకముందే ఎరువులు, మందుల దుఖాణాల్లో వ్యాపారస్తులు పత్తితో పాటు ఎరువులను సిద్దంగా ఉంచారు. ఇంతకు ఏ ధరకు పత్తి ఫ్యాకెట్లు విక్రయాలు చేస్తారు ... ఎరువులను ఏ ధరలకు విక్రయాలు చేస్తారని రైతులు ఎదురు చుస్తున్నారు. కాని అధికారులు మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయాలు చేయాలని ఆధేశాలు జారీ చేస్తున్నారు.గత ఏడాది వ్యవసాయ , పోలీస్ అధికారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయాలు చేయాలని, నాసి రకం విత్తనాలు విక్రయాలు చేయరాదని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే ఎక్కువ ధరలకు విక్రయాలు చేసిన వారి పై చట్టరిత్యా చర్యలు తీసుకోవడంతో పాటు పోలీస్ కేసులు చేయడం జరుగుతుందని తెలియచేశారు. ఈ ఏడాది రైతులు ఖరీఫ్ విత్తనాలు ప్రారంభం దశకు వచ్చిన ఇంత వరకు అధికారులు మాత్రం పత్తి ఫ్యాకేట్లను ఏ ధరలకు విక్రయాలు చేయాలి, యూరియ, డీఏపీ, 20:20 ఎరువులు ఏ ధరలకు విక్రయాలు చేయాలన్న విషయం తెలియటం లేదని పలు గ్రామాల రైతులు అంటున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి ఎరువులు, పత్తి విత్తనాలు ఏ ధరలకు విక్రయాలు చేయాల్లో స్టాక్ బోర్డు పై ఉంచాలని రైతులు మండల అధికారులను కోరుతున్నారు. గత ఏడాది రైతులకు కావలసిన పత్తి విత్తనాలను కొంత మంది ఎరువుల దుఖాణాల యజమానులు కొరత ఉందని చెబుతు ఇష్టం వచ్చిన ధరలకు విక్రయాలు చేశారని, అదే విదంగా ఎరువులను కూడ ఇష్టం వచ్చిన ధరలకు విక్రయాలు చేసినందున ఈ ఏడాదైన ఎరువులు, విత్తనాలు స్టాక్ బోర్డు పై ధరల పట్టిక తో పాటు స్టాక్ బోర్డ్ ఉండేల చుడాలని మండల రైతులు కోరుతున్నారు. గత వారం రోజుల నుండి అడప దడప వర్షాలు కురియడంతో కొంత మంది రైతులు విత్తనాలు, ఎరువులు విక్రయాలు చేయడం మొదలు పెట్టారు.

## వాహనాదారులు ట్రాఫిక్
# నిబంధనలు పాటించాలి

## కుల్కచర్ల ఎస్ఐ వి.రమేష్



వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రమేష్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 29):**
వాహనా దారులు డ్రైవింగ్ సమయంలో జాగ్రత్తలు తీసుకుంటూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనాదారులకు ఎస్ఐ వి.రమేష్ సూచించారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లకు ఎస్ఐ వి.రమేష్ పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. రోడ్లపై ఎక్కడబడితే అక్కడ ఆటోలను నిలుపరాదని, ప్రయాణికులను జాగ్రత్తగా వారి వారి గమ్యస్థానాలకు చేర్చాలని,రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఆటో డ్రైవర్లు సహకరించాలన్నా రు. అదే విధంగా డ్రైవింగ్ లైసెన్స్,ఆటో రికార్డులు తప్పని సరిగా కలిగి ఉండాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించని డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ఐ వి.రమేష్ హెచ్చరించారు.

## విద్యా సంవత్సర ప్రారంభానికి ముందే
# పాఠ్యపుస్తకాల పంపిణీ..




ఎంఈఓ కార్యాలయంలో ఉపాధ్యాయులకు పాఠ్యపుస్తకాలను అందిస్తున్న సీఆర్పీలు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 29):**
విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే పాఠ్యపుస్తకాలు పాఠశాలలకు చేరు కున్నాయి. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలకు సీఆర్పీలు పాఠ్య పుస్తకాలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆద్వర్యంలో పాఠ్యపుస్తకాలను బడులకు తరలించారు. బడులు ప్రారంభంకాక ముందే పుస్తకాలు రావడంతో అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సీఆర్పీలు గాంగ్యానాయక్, రాజు, రమేష్, పాఠశాల ల ఉపాధ్యాయులు ఆనంద్, అలవేలు, సంతోష్, బాలకృష్ణ పాల్గొన్నారు.

## నూతన కమిషనర్‌ను కలిసిన
# మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (మే29)**
నూతనంగా ఏర్పడిన అలియా బాద్ మున్సిపాలిటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్ ను అలియా బాద్ గ్రామ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కలిసిన వారిలో నాగమల్లారెడ్డి, బాలేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఉన్నారు.

# ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం కల్పించడమే నా లక్ష్యం

- ఇక్కడ నిర్వహించిన జాబ్ మేళా సూపర్ సక్సెస్.
- ఇన్నేళ్లుగా గాలికి వదిలిన అభివృద్ధినీ దారిలోకి తెచ్చాను.
- తాండూరు ప్రాంతం రూపు రేఖల్ని మారుస్తా.
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి.


జాబ్ మేళాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**తాండూరు మేజర్ న్యూస్ (మే 29)** తాండూరు నియోజకవర్గంలోనీ ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం కల్పించడమే తమ లక్ష్యం అని, అందుకు తగ్గట్లు గానే ముందుకు సాగుతున్నట్లు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాను ప్రత్యేక కృషి,శ్రద్ధ తీసుకోనీ అన్నీ చర్యలు తీసుకుంటా అని ఆయన అన్నారు.తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్‌లో గురువారం నాడు పెద్ద ఎత్తున జాబ్ మేళా జరిగింది.ఈ జాబ్ మేళా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మరియు ఈజిఎమ్ఎమ్ సౌజన్యంతో పెద్ద ఎత్తున సాగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి కృషి, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో ఈ జాబ్ మేళా సూపర్ సక్సెస్ అయ్యింది అని ఆయన అన్నారు.ఈ జాబ్ మేళాకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో తరలి రావడం మంచి పరిణామం అని ఆయన అన్నారు.63 ప్రైవేట్ కంపెనీలలో పదకొండు వేల ఉద్యోగల కోసం దాదాపుగా నాలుగు వేల మంది నిరుద్యోగులు హాజరు అయ్యారు అని ఆయన తెలిపారు.మునుముందు కూడా మరిన్ని జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తా అని అన్నారు. తాండూరు ప్రాంతం అభివృద్ధిలో బాగా వెనుకబడి ఉన్నదని, ఇప్పుడిప్పుడే అభివృద్ధి దారి పట్టింది అని అన్నారు. గత పాలకుల స్వార్థం, అశ్రద్ధ,మూలంగా ఎలాంటి అభివృద్ధి జరగలేదు అని అన్నారు, అన్నీ రంగాలలో అభివృద్ధి చేసి,ఈ ప్రాంతం రూపు రేఖల్నీ మారుస్తా అని అన్నారు,రోడ్ల అభివృద్ధి వేగవంతంగా సాగుతుంది అని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జాబ్ మేళాలో సెలెక్ట్ ఐన వారికి నియామక పత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి,తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,స్టేట్ ఫైనాన్స్ కమిశాన్ మెంబర్ రమేష్ మహారాజ్,ఆర్య వైశకార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, తో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు దారాసింగ్,మురళీకృష్ణ గౌడ్,రవి గౌడ్,సురేందర్ రెడ్డి,అంజయ్య,అబిబ్ లాలా, నర్సింలు,అజయ్ ప్రసాద్ తోపాటు వివిధ మండలాలకు చెందిన నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


నియామక పత్రాలు ఇస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

## రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించి
# అధిక లాభాలు గడించాలి

- సుద్ధపల్లిలో రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ మురళి


అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ మురళి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 29):మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించి అధిక లాభాలు గడించాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డాక్టర్ మురళి కోరారు.వానాకాలం పంటల సాగు ఆరంభమవుతున్న తరుణంలో రైతులంతా వ్యవసాయశాఖ సలహాలు, సూచనలు పాటించడంతో పాటు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ఎంపిక, వాడకంలో తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని సుద్ధపల్లిలో గురువారం రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డాక్టర్ మురళి హాజరై పంటల సాగులో మెళకువలపై రైతులకు అవగాహన కల్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మార్కెట్‌కు అనుకూలంగా పంటలు పండించాలని, పంట మార్పిడి చేయడం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చున్నారు. అదేవిధంగా వ్యవసాయశాఖ సూచనలు పాటించి అంతర పంటలు, మిశ్రమ పంటలు వేసుకోవాలని సూచించారు. అదేవిధంగా సేంద్రియ వ్యవసాయంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని, జీవన ఎరువుల వాడకాన్ని పెంచేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేష్‌నాయక్, జ్యోత్స్న, గురుప్రసాద్, భార్గవి, ప్రియాంక, వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు కావ్య, మిలింద్, ఆయిల్ ఫామ్ కో ఆర్డినేటర్ విక్రమ్, సుద్ధపల్లి మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య, రైతులు వెంకటేశ్వర్లు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన రైస్ మిల్‌కు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలి

**: అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**



**ఘట్ కేసర్, మేజర్ న్యూస్(మే, 29):**
కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని త్వరితగ`తిన రైస్ మిల్‌కు తరలించడానికి ఆర్టిఓతో మాట్లాడి అదనపు వాహణాలు సమకూర్చుకోవాలని పాడి కాంట్రాక్టర్ ను జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేం దర్ రెడ్డి గురువారం ఆదేశించారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాబాద్, అంకుషాపూర్‌లోని కొనుగోలు కేంద్రాలను జిల్లా పౌరసఫరాల శాఖ మేనేజర్ ఎల్. సుగుణ బాయితో కలసి సందర్శించి ధాన్యం, రవాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రైతులు తేమ, తాలు, మట్టిపెడ్డలు లేని నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగో లు కేంద్రాలకు తీసుకరావాలని కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యత ప్రమాణాలు కలిగిన తేమ శాతం 17 లోపు ఉన్న ధాన్యం మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుందని, అకాల వర్షాల నుండి వరి ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడానికి సంబంధిత శాఖ అధికారులు వాతావరణానికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీల ద్వారా రైతులకు తెలియవర్చాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేయడానికి అవసరమైన టార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ మీటర్లను తగు మొత్తంలో నమకూర్చుకోవాలని, తగినంత మంది హమాలీ లను ఏర్పటు చేసుకొని ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల వివరాలు ఆన్లైన్ చేయాలని, ధాన్యం అమ్మిన 48 గంటలలో రైతుల ఖాతాలలో డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఘటకేసర్ మండల వ్యవసాయ అధికారి లావణ్య, ఏఈఓ జగదీష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సమస్యల సత్వర పరిష్కారానికై
# కలెక్టర్‌కు ఎల్.ఎన్.రెడ్డి వినతి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 29):కడ్తాల్ మండలంలో నెలకొన్న భూ, రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి విన్నపించినట్లు కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. ఈ మేరకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో ఫార్మాసిటీ (ఫ్యూచర్ సిటీ) ఏర్పాటులో భూములు కోల్పోయిన రైతుల సమస్యలపై ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి మండలంలో నెలకొన్న రెవెన్యూ సమస్యలు వివరించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతుల పట్టాదారు పాసుబుక్కుల్లో పేరు, సర్వే నెంబర్, భూమి రకం, కులం తదితర వివరాలు తప్పుగా నమోదై చాలకాలంగా వివిధ గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తప్పులు సరిచేసుకోవడానికి ధరణి/భూ భారతి ద్వారా దరఖాస్తు చేసుకున్నా నెలల తరబడి అట్టి సమస్యలు పరిష్కారం కావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఎల్.ఎన్.రెడ్డి చెప్పారు. సమగ్ర విచారణ చేపట్టి కడ్తాల్ మండలంలో నెలకొన్న భూ, రెవెన్యూ సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్తు వెంకటరమణ రెడ్డి, అంబయ్య యాదవ్, లక్ష్మి నర్సింహ్మారెడ్డి, రాజు నాయక్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారని లక్ష్మినర్సింహ్మారెడ్డి వెల్లడించారు.

# అపోలో ఫార్మసీ నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తులు ఆహ్వానం



**- జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ ( మే 29 ):** అపోలో ఫార్మసీ నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ ఒక ప్రకటన తెలిపారు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాదు నందు మే 31 శనివారం ఉదయము 10:30 గంటలకు " జాబ్ మేళా " ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అపోలో ఫార్మసీ లో 5 పోస్టులు కుల్కచర్ల లో సుమారు 100ం పోస్టులు ఫార్మసిస్ట్ ,ఫార్మసీ అసిస్టెంట్, అప్రెంటిసిషిప్ పోస్టులు హైదరాబాద్ లో ఉన్నాయని వీటికి నిరుద్యోగ యువకులు మాత్రమే అర్హులని తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి పదవ తరగతి, ఇంటర్ డిగ్రీ, బి -ఫార్మా,డి-ఫార్మ్ ,ఎం -ఫార్మసీ విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన అన్నారు.

ఇట్టి ఉద్యోగాలు కుల్కచర్ల, హైదరాబాద్‌లో ఉన్నాయని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక అయినా వారికీ నేరుగా ఉద్యోగం కల్పించబడును అని ఆయన అన్నారు.

ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అన్నారు. ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# జాబ్ మేళాను పర్యవేక్షణ చేసిన పోలీస్ అధికారులు



పర్యవేక్షణ చేసిన పోలీస్ అధికారులు.

**ఎలాంటి సంఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిన పోలీస్‌లు**

తాండూరు మేజర్ న్యూస్ (మే 29) తాండూరు పట్టణంలోని పాత కుంటలో గల వినాయక కన్వెన్షన్ హాల్ లో గురువారం నాడు ప్రభుత్వం తరపున పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే బుయ్యనీ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా కొనసాగింది. ఈ జాబ్ మేళాలో యాభై రెండు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఇందులో పది వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ జాబ్ మేళాలో తాండూరు టౌన్ తో పాటు సెగ్మెంట్ లోని తాండూరు, పెద్దే ముల్, బషీరాబాద్, యలలా,కోట్ పల్లి, మండలలతో పాటు మరికొన్ని ప్రాంతాలకు చెందిన వారు పాల్గొన్నారు.ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ జాబ్ మేళా కొనసాగింది.ఇందులో వేలాది మంది నిరుద్యోగులు,వివిధ శాఖల అధికారులు,అదికార పార్టీకి చెందిన నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఇందుకు తగ్గట్లుగా తాండూరు డివిజన్ పోలీసులు అన్నీ బందోబస్తు చర్యలు చేపట్టారు. ప్రధాన చోట్ల తోపాటు,మేళా జరిగే ప్రాంతంలో ఎలాంటి సంఘటనలు జరుగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకున్నారు.ఈ జాబ్ మేళాలో జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి పాల్గొన్నారు,తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు టౌన్,రూరల్ సీఐ లు, సంతోష్ కుమార్,నాగేష్,యాలల, బషీరాబాద్, ఎస్ ఐ లు గిరి,శంకర్, లు పర్యవేక్షణ చేస్తూ అన్నీ చర్యలు తీసుకున్నారు. జాబ్ మేళాలకు వచ్చిన వారికి,ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టినట్లు తాండూరు డీఎస్పీ బాల కృష్ణ రెడ్డి పేర్కొన్నారు.

# నేను ఎల్లంపేట పురపాలక సంఘం కమిషనర్

**◆ నా పేరు సిర్ర నిత్యానంద ◆ గురువారం బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ నిత్యానంద ◆ ప్రజల అధికారిగా అతి తక్కువ సమయంలో పేరు సాధించారు ◆ ఏ సమస్య ఉన్న కార్యాలయంలో నన్ను స్వయంగా కలవచ్చు**

**మొదటి ప్రయత్నంలోనే గ్రూప్- 2లో బి గ్రేడ్ అధికారిగా ఉద్యోగం సాధించిన సిర్ర నిత్యానంద ప్రజల అధికారిగా అతి తక్కువ కాలంలోనే ప్రజల పేరు గాంచారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలకు పరిష్కారం అందించిన గొప్ప అధికారిగా పేరు సంపాదించుకున్నారు.**



ఎల్లంపేట పురపాలక సంఘం కమిషనర్‌గా గురువారం బాధ్యతలు స్వీకరిస్తున్న సిర్ర నిత్యానంద

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 29) :**
రాష్ట్రంలో అత్యున్నత సర్వీస్ గ్రూప్ -1 కాగా ఆ తర్వాత గ్రూప్-2లో ఉద్యోగం సాధించడం చాలా మంది కల. కానీ అది అందరికీ లభించదు. కృషి, పట్టుదల, అంకుటిత దీక్షతో ప్రయత్నిస్తేనే సాధ్యమవుతుంది. అలాంటి గ్రూప్ -2 పరీక్షలో విజయం సాధించి కమిషనర్ స్థాయి ఉద్యోగానికి మొదటిసారి ఎంపికయ్యారు సిర్ర నిత్యానంద. 16వ తేదీ మే నెల 1972లో హైదరాబాద్ నగరానికి దగ్గరలో ఉన్న న్యూ బోయిన్ పల్లిలో జన్మించారు నిత్యానంద. భాగ్యమ్మ బలరాం పుణ్య దంపతులకు నలుగురు సంతానంలో మూడవ సంతానం నిత్యానంద. స్థానికంగానే ఉన్న వెస్లీ స్కూల్ లో పదవ తరగతి, కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేయగా పీజీ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. అనంతరం పోటీ పరీక్షలకు సిద్ధమైతున్న సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2006లో వచ్చిన గ్రూప్-2 నోటిఫికేషన్ లో పరీక్షలు రాసి మొదటి ప్రయత్నంలోనే రాష్ట్రంలో మంచి ర్యాంక్ రావడం ఆయన అపార మేధస్సుకు తార్కాణం.



**తొలి పోస్టింగ్ :**
2006లో పరీక్షలు రాసినా అనంతరం శిక్షణ తీసుకున్న సిర్ర నిత్యానంద గద్వాల మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించారు. ఆ తర్వాత ఎల్బీనగర్‌లో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ గా, సికింద్రాబాద్‌లో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్‌గా, జోగులాంబగద్వాల జిల్లాలోని అలంపూర్ మున్సిపల్ కమిషనర్‌గా, వడ్డేపల్లి మున్సిపల్ కమిషనర్‌గా, మంత్రాలయంలో ఐజ మున్సిపాలిటీ కమిషనర్ గా, మెప్మా మంచిర్యాల జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా, గత రెండు నెలల క్రితం ఫిబ్రవరిలో స్థానిక సంస్థల ఎన్నికల విధుల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘానికి బదిలీపై వెళ్లగా ఇప్పట్లో ఎన్నికలు లేకపోవడంతో తిరిగి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మెప్మా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో నూతనంగా ఏర్పాటైన ఎల్లంపేట పురపాలక సంఘం కమిషనర్‌గా బదిలీపై వచ్చి గురువారం బాధ్యతలు స్వీకరించారు.

**దేరింగ్ ఆఫీసర్ :**
అధికారిగా సిర్ర నిత్యానంద ఎంతో ధైర్యంగా, నిజాయితీగా నిబద్ధతతో సేవలందించారు. కమిషనర్ స్థాయి అధికారులకు కూడా అభిమానులు ఉంటారా అని అందరూ ఆశ్చర్యపోయేలా ఎక్కడ విధులు నిర్వహిస్తే అక్కడ ప్రజలు అభిమానులుగా మారారు. ఇంతగా ప్రజలే అభిమానులు ఉన్నారంటే ఆయన పనితీరుకు నిదర్శనం అని చెప్పుకోవచ్చు.



ప్రజల సమస్యలను దగ్గరుండి పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తున్న కమిషనర్ నిత్యానంద

**సిర్ర నిత్యానంద ప్రత్యేకతలు :**
- 2006 గ్రూప్-2 బ్యాచ్ కు ఎంపిక
- చదువులో టాప్
- అంకితభావం నిబద్ధత పని చేసే అధికారిగా గుర్తింపు
- ప్రజల అధికారిగా పేరు

**ఏ సమస్య ఉన్న నా దగ్గరికి రండి**
**: సిర్ర నిత్యానంద, ఎల్లంపేట పురపాలక సంఘం కమిషనర్**

ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యలను వెంటనే నా కిందిస్థాయి అధికారుల సహాయంతో సమస్యలను పరిష్కరిస్తాను. టౌన్ ప్లానింగ్ విభాగంలో అనుమతులు లేని వాటికి వెంటనే కార్యాలయ సిబ్బందితో విచారణ చేయించి నోటీసులు అందజేస్తాం. పెండింగ్లో ఉన్న టాక్స్ లను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకుంటాము.



ఇండియన్స్ స్వచ్ఛత లీగ్ అవార్డును ఢిల్లీలో కేంద్ర మంత్రి కౌశల్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకుంటున్న కమిషనర్ సిర్ర నిత్యానంద

# గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతి



దోమ, మేజర్ న్యూస్ (మే 29): దోమ మండలపరిధిలోని గుండాల గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మహేష్ (11), శివతేజ్(11) అనే (ప్రాణస్నేహితులు) ఇద్దరు చిన్నారులు గ్రామ సమీపంలో నీటి గుంతలో పడి మృతి చెందారు. చిన్నరులు ఇద్దరూ ఆడుకుంటూ ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడిపోయి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చిన్నారుల మృతితో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.మృతిచెందిన చిన్నారుల మృతదేహాలను పోస్టుమార్టం కొరకు పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వచ్చారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన యూత్ కాంగ్రెస్ నేత గజ్జె సత్యంగౌడ్



మృతుడి కుటుంబీకులను పరామర్శిస్తున్న గజ్జె సత్యంగౌడ్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 29): మాడ్గుల మండలం సుద్దపల్లి గ్రామానికి చెందిన గ్యార కనకయ్య అనారోగ్యంతో బాదపడుతూ ఇటీవలే మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ మండల మాజీ ఉపాధ్యక్షులు గజ్జె సత్యంగౌడ్ మృతుడి కుటుంబానికి అండగా నిలిచేందుకు ముందుకువచ్చి గురువారం స్థానిక నాయకులతో కలిసి కనకయ్య కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం తక్షణ సహాయంగా వారికి 50 కిలోల బియ్యం అంద జేసి అండగా తానున్నానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యామైన విత్తనాలు అందించాలి -ఏడీఏ సురేష్



మాట్లాడుతున్న ఏడీఏ

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 29) :**
రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని చేవెళ్ల వ్యవసాయ సంచాలకులు సురేష్‌బాబు అన్నారు. చేవెళ్ల రైతువేదికలో బుధవారం వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ డిలర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ...ఫర్టిలైజర్ డీలర్ల లైసెన్స్ కాఫీలను గోడలకు అతికించాలన్నారు. స్టాక్ రిజిస్టర్లు బిల్లులు, రికార్డులు విధిగా నమోదు చేయాలన్నారు. విత్తనాలు, మందులు కొనుగోలు చేసిన రైతులకు రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని, నకిలీ విత్తనాలకు తావులేకుండా చూడాలన్నారు. అనంతరం ఎస్ఐ శిరీష మాట్లాడుతూ..రైతులకు నకిలీ విత్తనాలు, లూజు విత్తనాలు అమ్మితే డిలర్లపై పీడీయాక్టు నమోదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి శంకర్‌లాల్, ఫర్టిలైజర్ డిలర్లు ఉన్నారు.

# ఆదివాసి కాంగ్రెస్ మాడ్గుల మండలాధ్యక్షులుగా జటావత్ లాలునాయక్

▸ టిపిసిసి ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ డా. బెల్లయ్యానాయక్ చే అందిన ధృవీకరణ పత్రాన్ని లాలునాయక్‌కు అందజేసి అభినందించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిలు



ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్యానాయక్ నుండి నియామకపత్రం అందుకుంటున్న లాలునాయక్

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 29):** ఆదివాసీ కాంగ్రెస్ (ఎస్టీ సెల్) మాడ్గుల మండల అధ్యక్షులుగా మండల పరిధిలోని పడమటితాండకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జటావత్ లాలునాయక్ నియమితులయ్యారు. ఈమేరకు తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్యానాయక్‌చే అందిన నియామకపత్రాన్ని గురువారం టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్ మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లాలునాయక్‌కు అందజేసి అభినందించినట్లు కాంగ్రెస్ ఎస్టీసెల్ నాయకులు తెలిపారు. ఈ



లాలునాయక్‌కు నియామకపత్రం అందజేసి అభినందిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

సందర్భంగా కాంగ్రెస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షులుగా నియమితులైన లాలునాయక్ మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించి మండలంలో కాంగ్రెస్ బలోపేతానికి శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి ఆదివాసీ, గిరిజన, బంజారాలను సంఘటితం చేసి అంతితభావంతో పనిచేస్తానని తెలిపారు. తనను ఆదివాసి కాంగ్రెస్ కమిటి మండల అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్‌కు, నియామాకానికి సహకరించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు లాలునాయక్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్ రెడ్డి, నేనావత్ బాలునాయక్, నేనావత్ హరిలాల్ నాయక్, గౌని యాదయ్యగౌడ్, రెడ్డిరెడ్డి వెంకట్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పుల శేఖర్‌గౌడ్, మార్కెట్‌కమిటి డైరెక్టర్ ఉడుతల యాదయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారని కాంగ్రెస్ ఎస్టీసెల్ నాయకులు వివరించారు.

# ప్రజల సమస్యలు తీర్చడమే మాద్యేయం.....



**శంకర్‌పల్లి, మేజర్ న్యూస్ (మే 29):** ప్రజల సమస్యలు తీర్చడమే మా ద్యేయం అని మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు సీతారాం దూళిపాళ అన్నారు. మణికొండ మున్సిపల్ లోని బిఆర్ ఎస్ పార్టీ గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజల సమస్యలను అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని పర్యటిస్తూ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ లక్షలు పోసి మంచినీటి కనెక్షన్ తీసుకొని చివరకు ప్రతినిత్యం ట్యాంకర్ల మీద ఆధార పడాల్సి వస్తుందని, వేలకు వేలు ఖర్చు చే యాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అల్కాపూర్ టౌన్షిప్‌లో నీటి సరఫరా జరుగుతున్న విధానంపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు కుంబగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, ఉపేందర్‌నాథ్‌రెడ్డి, గోరుకంటి విఠల్, సంగం శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, భానుచందర్, బాబు, సుమనళిని, షేక్ ఆరిఫ్, ఆరిఫ్‌మహమ్మద్, చెరుకూరి బాలాజీ, కందడ ప్రవీణ్, యాలల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 31న చలో వరంగల్ విజయవంతం చేయండి



ఆమనగల్లు మేజర్ న్యూస్( మే 29) : ఎమ్మార్పీఎస్ అన్ని విభాగాల కార్యకర్తల ఆధ్వర్యంలో ఈనెల 31 చలో వరంగల్ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు తుడుం కిరణ్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం అంబేద్కర్ విగ్రహం ఆవరణలో ఎమ్మార్పీఎస్ ఆమనగల్ మండల అధ్యక్షుడు కావలి శ్రీశైలం మాదిగ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు తుడుం కిరణ్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నుండి జాతి కోసం పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం మనందరికీ గర్వకారణమని అన్నారు. ఎమ్మార్పీఎస్, దండోరా ఉద్యమంలో సమాజానికి ఆయన చేసిన సేవలను గుర్తించి. ఈనెల 27 న ఢిల్లీలో మందకృష్ణ మాదిగకు అత్యున్నత అవార్డు పద్మశ్రీ పురస్కారాన్ని అందుకొని. ఈనెల 31న వరంగల్ కు చేరుకోనున్నట్లు ఆయన చెప్పారు కావున యావత్ మాదిగ జాతి మొత్తం జాతి మహాత్ముడైన పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికి ర్యాలీ విజయవంతం చేయడానికి రంగారెడ్డి జిల్లా లోని అన్ని నియోజకవర్గంలో ని ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో చలో వరంగల్ కు ప్రతి గ్రామం మండలం, నియోజకవర్గాల, గ్రామాల నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యక ర్తలు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ కి వచ్చే ప్రతి ఒక్కరూ డ్రెస్ కోడ్ ధరించుకొని రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధా న కార్యదర్శి శ్రీరాములు మాదిగ, సోషల్ మీడియా ఇన్చార్జ్ జంతిక విజయ్ కుమార్ మాదిగ, సీనియర్ నాయకులు విజయ చందర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజాపాలనలో అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు

● ఆర్కపల్లిలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజలో యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 29):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవీర్భావ అనంతరం రెండు దఫాలుగా అధికారం చేపట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఇండ్లులేని నిరుపేదలకు ఇస్తామన్న డబుల్‌బెడ్ రూంలు మాడ్గుల మండలానికి ఒక్కటి కూడ మంజూరుకాలేదని, ప్రస్తుతం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వహాయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేస్తున్నట్లు యువజన కాంగ్రెస్ మాడ్గుల మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిల సహకారంతో మండలానికి మొదటివిడతగా 504 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసినట్లు అందులో ఆర్కపల్లి గ్రామపంచాయతికి 24 ఇండ్లు మంజూరుచేయడం చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈమేరకు ఆర్కపల్లి గ్రామంలో గురువారం ఇందిరమ్మ లబ్ధిదారులైన సీత లక్ష్మమ్మ, తోలు దీవెనలకు చెందిన ఇంటి నిర్మాణాలకు స్థానిక కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్



నాయకులు, గ్రామస్థులతో కలిసి తిరుపతిరెడ్డి భూమిపూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని ఇంకను గ్రామంలో ఇండ్లులేని నిరుపేదలు ఉంటే వారికి రాబోవు రోజుల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్యల సహకారంతో మంజూరుచేయించేలా కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, నాయకులు టి. వీరేష్,, బి. శివ, సీత నరేష్, సీత రాములు,, జి. సతీష్,, సీత శ్రీకాంత్, మరియమ్మ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కాలం విలువ తెలియని "ఘనులు"

▸▸ ప్రజా సేవకులమంటారు.. కానీ సేవకు సమయం ఇవ్వరు... ▸▸ ప్రజా సేవలో అధికారుల టైంపాస్... ▸▸ కొందుర్గు ఎంపిడిఓ కార్యాలయం 2గంటల పాటు మూత పెట్టేశారు... ▸▸ పనులపై వచ్చే ప్రజలు నిస్సహాయులుగా వెనుతిరుగుతున్న వైనం...

**కొందుర్గు, మేజర్ న్యూస్ ( మే 29):** గడియారం ముల్లు కదిలే, గతం వర్తమానం కలిసే, అయిన అధికారులకిది పట్టదుగా... ప్రజాసేవకులంటారు.. కానీ సేవకు సమయం ఇవ్వరు... సమయపాలన పాటించని అధికారుల పనితీరుకు కొందుర్గు మండల ఎంపిడిఓ కార్యాలయం ఓ నిదర్శనం. రేపు చూద్దాం, ఎల్లుండి చేద్దాం అంటూ కాలం నెట్టెస్తూ, ప్రజల కష్టాలు పెరుగుతున్నా, వీరు పట్టించుకోరేమో... సకాలంలో రాకుండా, సాయంత్రం త్వరగా వెళ్తూ ఉండటం చూస్తూ ఉంటాం కానీ... కొందుర్గు ఎంపిడిఓ కార్యాలయం అలా కాకుండా నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లు కన్పిస్తుంది.. ఆ వివరాలు ఏంటో ఒక సారి పరిశీలిద్దాం

**ఇది పరిస్థితి...**

రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం ఎంపిడిఓ కార్యాలయం వ్యవహరిస్తున్న తీరు ఇలా ఉంది. నిత్యం వందలాది మంది ప్రజలు అనేక పనుల నిమిత్తం కార్యాలయానికి వస్తూ ఉంటారు. వారికి సేవలు అందించాల్సిన అధికారులు మాత్రం ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్నారు. దీనికి తోడు చేతిలో మొబైల్‌ఫోను పట్టుకుని, పనిచేయకుండా ఉంటూ ప్రశ్నిస్తే కోపం వస్తుంది... బదులివ్వరు, ముఖం చాటేస్తూ... ప్రజా సేవకులమంటారు, కానీ సేవకు సమయం ఇవ్వరు. నిర్లక్ష్యం వారి నైజాం, అశ్రద్ధ వారి ఆభరణం, ప్రజల బాధలు కన్పించవు అధికారులకిది కరకంతం. ఇక ఇది సరిపోదు అన్నట్లుగా మధ్యాహ్నం సమయంలో సహితం ఏకంగా కార్యాలయాన్నే మూత పెట్టి అధికారులు అందరు కూడా ఎటో వెళ్ళిపోతున్నారు. ఇలా సమయపాలన పాటించకుండా అధికారులు వ్యవహరిస్తున్న తీరుతో ప్రజలు అవస్థలు పడే పరిస్థితి నెలకొంది.

**ఈ తీరు మారాలి...**

ఎంపిడిఓ కార్యాలయంలో అధికారుల తీరు మారాలని, సమయపాలన పాటించాలని మండల ప్రజల పనులన్నిటికి న్యాయం జరగాలని పలువురు కోరుతున్నారు. ఉన్నత అధికారులు స్పందించి కార్యాలయ అధికారుల పని తీరును పరిశీలించి ప్రజలకు సేవ చేసే విధంగా చూడాలని పలు పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ప్రజలు కోరుతున్నారు. అధికారుల పనితీరు ఇకనైన మారుతుందో లేదో వేచి చూద్దాం.





